
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## 8న కొండబిట్రగుంట దేవస్థానం మూత

**బిట్రగుంట, నవంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని ఈ నెల 8వ తేదిన చంద్రగ్రహణం కారణంగా భక్తులను దర్శనానికి అనుమతించబోమని ఆలయం మూసివేస్తున్నట్లు దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణలు తెలిపారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని వారు విజ్ఞప్తి చేశారు.

## కండలేరులో 53.062 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), నవంబరు 06 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయానికి 53.062 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో వరదనీటి రూపేణా 500 క్యూసెక్కులు, సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా 1130 క్యూసెక్కుల చోప్పున జలాశయంలోకి 1630 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వుండగా జలాశయం నుండి లోలెవల్ స్లూయిూస్ నుండి 220క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 130 క్యూసెక్కుల నీరు, హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1400 క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 150 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1925 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.

## తల్లిదండ్రుల్ని వృద్ధాశ్రమాలలో చేర్చొద్దు



**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** పిల్లలు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత తల్లిదండ్రుల్ని అక్కునచేర్చుకొని ఆదరించాలే తప్ప వృద్ధాశ్రమాలలో చేర్చవద్దని కావలి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికారిక సంస్థ చైర్మన్ యం.శోభ పిలుపునిచ్చారు. కావలి పట్టణ చింతంవారివీధిలో వున్న భారతి వృద్ధాశ్రమంలో కావలి మండల న్యాయసేవాధికారిక ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి శోభ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల్ని దగ్గర వుంచుకొని వారి ఆలనాపాలనా చేసి ఆదుకోవాలని ఆమె తెలిపారు. వృద్ధాశ్రమంలో చేర్చి పలచన కావద్దని పిల్లలకు తెలిపారు. తల్లిదండ్రుల్ని బాగా చూసి సమాజంలో గౌరవం తెచ్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల్ని అక్కున చేర్చుకొని సేవ చేయడం ఎంతో పుణ్యమన్నారు. ఈ సదస్సులో న్యాయవాదులు కెనడీ, సాయిప్రసాద్, సంస్థ నిర్వాహకురాలు సీతాభాగ్యలక్ష్మి, సీనియర్ న్యాయవాది శేషుప్రసాద్‌లు పాల్గొన్నారు. చట్టాలపై అవగాహన కల్పించారు.

## కామాక్షితాయి సేవలో విజయసాయిరెడ్డి సతీమణి



**బుచ్చి నవంబర్ 6 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యుడు వేనుంబాక విజయసాయిరెడ్డి సతీమణి సునందారెడ్డి వారి కుమార్తె నెహా ఆదివారం మనమడు, మనుమరాళ్ళకు తలనీలాలు తీయించి శ్రీవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్దాన చైర్మన్ పుట్టా లక్ష్మిసుబ్రమణ్యంనాయుడు దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు అతిధులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా వార గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకామాక్షితాయి అమ్మవారికి నవావరణ పూజలు చేశారు.

అనంతరం నిత్యాకళ్యాణం కార్యక్రమంలో పాల్గోన్నారు. అతిధులకు అమ్మవారికి అలంకరించిన వస్త్రములు బహుకరించారు. తీర్ద ప్రసాదాలు అందజేశారు. నిత్య అన్నదానం నందు భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. ఈకార్యక్రమంలో దేవస్దాన పాలక మండలి సభ్యులు టి నందకుమార్, గుంటూరు కామేశ్వరీ, పాల్గోన్నారు. అలాగే గూడూరు ఆర్‌డిఒ కిరణ్‌కుమార్ ,శ్రీరాం ప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యులతో అమ మ్మవారిని, స్వామి వారిని దర్శించుకున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**మర్రిపాడు, నవంబర్6, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర రక్షణశాఖ సాంకేతిక సలహాదారుడు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి కోరారు. మర్రిపాడు మండలం డిసిపల్లిలో ఆదివారం సాయంత్రం మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సతీష్‌రెడ్డి మాట్లాడుతూ డిసిపల్లి సమీప గ్రామంలోని మహిమలూరులో పుట్టానని, మాతృగడ్డపై మమకారంతో మహిమలూరుతోపాటు సమీప గ్రామాల్లోను బయట ప్రాంతాల్లో కూడా తన వంతు సేవా కార్యక్రమాలను చేస్తున్నానన్నారు. ఈ ప్రాంతంలో శాశ్వత రహదారు అభివృద్ధికి, తాగునీటి సమస్యల పరిష్కారానికి స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి సహకరించి తనవంతు పాత్ర పోషిస్తానన్నారు. డిసిపల్లి గ్రామస్తుల కోరిక మేరకు తాను శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ ప్రొఫెసర్ రామిరెడ్డి సహకారంతో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈప్లాంట్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గుండ్రా సతీష్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు .భారతదేశంలోనే అత్యంత గుర్తింపు పొందిన అధికారిగా మన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు గడించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సతీష్‌రెడ్డి ఆలోచనా విధానాలను , సహకారాన్ని తీసుకొని ముందుకు పోతామన్నారు .ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన వివిధ రంగాల్లో స్థిరపడిన ప్రముఖులను ఒక వేదికగా చేర్చి అందరి సమన్వయంతో నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో భవిష్యత్తులో టాప్10లో ఉంచేందుకు ముందస్తు చర్యలతో, ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నా మన్నారు. మండలంలోని చిలకపాడుకు, నియోజకవర్గంలోని మరికొన్ని గ్రామాలకు వాటర్‌ప్లాంట్‌లను మంజూరు చేయించాలని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సతీష్‌రెడ్డిని కోరారు. అందుకు సతీష్‌రెడ్డి స్పందిస్తూ డిసెంబర్ నెలలో వాటర్‌ప్లాంట్‌కు సంబంధించి, నియోజకవర్గ అభివృద్ధికి సంబధించి చర్చిద్దామన్నారు . వాటర్‌ప్లాంట్ ప్రారంభానికి విచ్చేసిన సతీష్‌రెడ్డికి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి లకు మంగళవాయిధ్యాల మధ్య ఘనంగా స్వాతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ రామిరెడ్డి, మర్రిపాడు మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మండల నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, కోనంకి శ్రీనివాసులునాయుడు, సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రేవూరు సుప్రజా గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు పేర్నాటి దొరసానమ్మ, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు .

# డాక్టర్ జి.సతీష్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం





**ఆత్మకూరు, నవంబర్6, ప్రభాతవార్త:** మండలంలోని మహిమలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో భాను రామకృష్ణన్, డాక్టర్ చిత్ర వెంకట్రామన్ లు, వారి కుటుంబ సభ్యుల సహకారంతో శంకరనేత్రాలయ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటిపొర చికిత్సా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ శ్రీనివాస్, శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, రక్షణశాఖ సలహాదారులు డాక్టర్ జి.సతీష్‌రెడ్డిలు సంచార కంటి శస్త్ర చికిత్స యూనిట్లను ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ ఈప్రాంత ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించాలన్న సంకల్పంతో రక్షణశాఖ సలహాదారులు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసించిన అనేకమంది దేశస్థాయిలో ఉన్నతపదవుల్లో ఉన్నారని వారిలో సతీష్‌రెడ్డి ఒకరన్నారు. ఈపాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని కోరారని నేడు రాష్ట్రవ్యాప్తంగా మనబడి నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాలలో అవసరమైన మౌళికసదుపాయాలు కల్పించడంతో పాటు అదనపు గదుల నిర్మాణాలు చేపట్టారన్నారు. అందులో భాగంగా జిల్లాలో 2వ విడత నాడు -నేడు కార్యక్రమం కింద 1385 పాఠశాలల్లో 468కోట్ల రూపాయలతో మౌళి సదుపాయాలు, అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ గ్రామంలో 47లక్షల రూపాయలతో 5అదనపు గదులు మంజూరయ్యాయన్నారు. దేశ రక్షణకు సతీష్‌రెడ్డి చేస్తున్న కృషి సేవలు ఎనలేనివని కొనియాడారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ సరఫరాలో ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. మెడికల్ క్యాంపును ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్యపరిక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి మనిషికి ఆరోగ్యపరిక్షలు అవసరమని , ముఖ్యంగా కంటి పరిక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డిఆర్‌డిఒ చైర్మెన్‌గా, రక్షణశాఖ సలహాదారునిగా దేశరక్షణకు ఈప్రాంతవాసి అయిన డాక్టర్ సతీష్‌రెడ్డి చేస్తున్న సేవలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం గ్రామంలోని పిహెచ్‌సిని పరిశీలించారు. ఆరోగ్యకేంద్రానికి సమావేశ మందిరం కావాలని డాక్టర్స్ కోరగా 9లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నా మన్నారు. ఈప్రాంత ప్రజల వైద్యపరిక్షల కోసం బయటకు వెళ్ళకుండా ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనే 60రకాల వైద్యపరిక్షలు నిర్వహించేలా అవసరమైన వైద్యపరికరాలను, వైద్యసిబ్బందిని మంజూరు చేస్తున్నట్లు కమీషనర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని అందులో భాగంగా ఫామిలి డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టారని ఈ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మనప్రభుత్వం కార్యరకమంలో గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా మన్నారు. ఈప్రాంతంలో 90శాతం మంద్రి ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారని ఈనియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నతస్థాయిలో ఉన్న ఈ ప్రాంత వాసులు తమవంతు సహకారం అందించాలన్నారు. రక్షణశాఖ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ వరకు ఉచిత కంటిపరిక్షలు నిర్వహిస్తారని, ఈప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈప్రాంత చుట్టుప్రక్కల గ్రామాల సర్పంచ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయా గ్రామాల ప్రజలు కంటి పరిక్షలు చేయించుకునేలా చూడాలని సతీష్‌రెడ్డి కోరారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ శ్రీసత్యతనారాయణ, ఎస్.వి.యూనివర్శిటీ ప్రొఫెసర్ రామిరెడ్డి, శంకరనేత్రాలయం వైద్యశాల, చెన్నై ప్రతినిధులు డాక్టర్ అరుణ్‌కుమార్, ఆత్మకూరు ఆర్‌డిఒ కుణకుమారి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య, ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి , ప్రజలు పాల్గొన్నారు.

# సొసైటీ భవనం ప్రారంభం



**మనుబోలు, నవంబరు 6 ప్రభాతవార్త** రాష్ట్రంలో 2024 ఎన్నికలలో మళ్లీ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి గద్దెనెక్కుతారని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఢంకా బనాయించి చెప్పారు. అలాగే కుప్పంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తల కింద పెట్టి కాళ్ల పైకెత్తినా గెలిచే ప్రసక్తే లేదని కాకాణి జోస్యం చెప్పారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరామపురంలో సొసైటీ అధ్యక్షులు మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, డైరెక్టర్ బొమ్మిరెడ్డి మధురెడ్డి, ఉప్పలపాటి రామసుబ్బానాయుడుల ఆధ్వర్యంలో సొసైటీ భవనాన్ని ప్రారంభించి అక్కడ జరిగిన సభలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2024లో 175 నియోజకవర్గాలు వైసిపి గెలుస్తుందని తెలిపారు. చంద్రబాబునాయుడిని విమర్శించేందుకు ఈ సభను వేదికగా చేసుకోవడం విశేషం. మంత్రి అయిన తర్వాత నియోజకవర్గంలో ప్రశాంతంగా మాట్లాడే అవకాశం దొరకలేదని గుర్తు చేస్తూ చంద్రబాబునాయుడుపై విమర్శలు గుప్పించారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌ల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతు రథం పథకంలో ట్రాక్టర్లు ఇచ్చి మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బాదుడే బాదుడు అనే నినాదంతో చంద్రబాబు చేస్తున్న నిరసన కార్యక్రమంలో పసలేదన్నారు. గతంలో ఆయన హయాంలో జరిగిన దోమల బెడద కార్యక్రమాన్ని గుర్తు చేస్తూ అవహేళన చేశారు. ఈ నియోజకవర్గంలో వ్యవసాయ మంత్రిగా పనిచేసిన వ్యక్తి సొసైటీ భవనాన్ని ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2500 పెన్షన్ నుండి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పరిహారం వరకు, అలాగే రైతు భరోసా, అమ్మఒడి, జగనన్న చేయూత, జగనన్న విద్యాదీవెన, కాపునేస్తం, చేనేత నేస్తం, ఇంకా అనేక పథకాల ద్వారా రాష్ట్రంలో వివిధ వర్గాల వారికి పథకాలు అందుతున్నాయని తెలిపారు. సంగం, నెల్లూరు బ్యారేజిని పూర్తి చేసింది తమ ముఖ్యమంత్రినేని గుర్తు చేశారు. మనుబోలు మండలంలో రెండు కోట్ల రూపాయల నిధులతో ఐదు గ్రామాలలో గోదాములు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సభలో జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ కామిశెట్టి సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. ముందుగా ఈ సభలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

2017 సంవత్సరంలో ఇదే రోజు తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి జనసంకల్ప పాదయాత్ర చేసినందుకు గుర్తుగా పెద్ద కేక్ కట్ చేశారు. అనంతరం మంత్రి సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుండాల వజ్రమ్మ, తహశీల్దార్ వి.సుధీర్, జిల్లా సెంట్రల్ బ్యాంక్ సిఇవో కె.తిరుపాల్‌రెడ్డి, మరో సిఇవో శంకరబాబు, ఎన్‌డిసిబి సిఇవో బి.సుధాభారతి, మనుబోలు సొసైటీ అధ్యక్షులు యం.ప్రదీప్‌రెడ్డి, సిఇవో మల్లి చెంచోబులు, వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, వైసిపి సీనియర్ నాయకులు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ కంచి పద్మమ్మ, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ముంగర విజయ్‌భాస్కర్‌రెడ్డి, చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, వ్యవసాయ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, ఎంపిటిసిలు దువ్వూరు రాజేశ్వరి, తుపాకుల కల్పన, ఎంపిడివో గండవరం వెంకటేశ్వర్లు, మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 వరోజుకు చేరిన గడపగడపకు మనప్రభుత్వం



**బుచ్చి నవంబర్ 6 ప్రభాతవార్త** నియోజవకర్గంలో గడగడపకు కార్యక్రమం 50 వ రోజుకు చేరిందని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కొత్త మినగల్లు గ్రామంలో జరిగిన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్న ఏకైక ఆదర్శ ముఖ్యమంత్రి అని కొనియాడారు. శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు దీవించనున్నారని చెప్పారు. గడపగడపకు కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మినగల్లు గ్రామంలో నాయకులు ఎమ్మేల్మేకి హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ య ర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, తహసిల్దారు ప్రమీలా, ఎంపిడిఒ నరసింహరావు, మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, గ్రామ సర్పంచ్ బొర్రుపూజిత, ఎంపిటిసి సభ్యురాలు నాగిరెడ్డి కీర్తనరెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకీలా బేగం, కంఠా అనంతమ్మ, మోర్ల జయంతి, బెల్లం మల్లారెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్, మోర్ల మురళీ, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, పిడుగు మధు, బొ ర్రురాము, పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరావు, చల్లాయపాలెం పెంచలయ్య, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గోన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగితే ఉపేక్షించేది లేదు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 6, ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తే ఎవరైనా ఉపేక్షించేది లేదని రౌడీ షీటర్లకు జిల్లా ఎస్పీ విజయరావు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసుస్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఇచ్చే కౌన్సిలింగ్‌లో భాగంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రౌడీలు, కేడీల కదలికలపై పటిష్ట నిఘా పెట్టాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలు, వారి కార్యకలాపాలను అడుగడుగునా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలియజేశారు. రౌడీషీటర్లు తమ నేర జీవితానికి ముగింపు పలకాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల శాంతి భద్రతలకు భంగా కలిగించాలనే ఆలోచన చేసే చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళికలు, సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, బీట్లు పటిష్టంగా అమలుపరచాలని పేర్కొన్నారు.

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులందరము విధులు నిర్వర్తిస్తున్నామని స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని ఆకాంక్షించారు. మీ ప్రాంతాలలో ఏదైనా అల్లర్లు, గొడవలు జరిగితే వవెంటనే సదరు సమాచారాన్ని డయల్ 100కు గానీ, దగ్గరలోని పోలీసు స్టేషన్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని ప్రజలకు సూచనలు చేశారు.

# పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడమే లక్ష్యం



**కలువాయి నవంబర్ 6 ప్రభాతవార్త** పేదప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి నావంతుగా సేవ చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మనడాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ మస్తాన బొలిగిల మస్తాన్‌యాదవ్ తెలిపారు.కలువాయిలోని స్దానిక బివిఎన్ఆర్ జడ్పి హైస్కూల్ నందు ఆదివారం అన్ని విభాగాలతో ఉచిత మోగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్యశిబిరంలో పలురకాల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్దులు,మహిళలకు కీళ్ళు నరాల పలు సమస్యలకు ప్రత్యేక మందులు అందజేశారు. వైద్యశిబిరంలో నెల్లూరుకి చెందిన ప్రముఖ ఏనేల్ హాస ్పటల్ ( నెల్లూరు),దాత్రి హాస్పటల్ (నెల్లూరు),వైష్ణవి దంత వైద్యశాలల వైద్యులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మహేంద్రరెడ్డి,ప్రవీణ్ దేవం ొకొండ,ఏప్రవీణ్,పి దీలిప్‌కుమార్‌యాదవ్,కె వేదవల్లి వాణిశ్రీ,అల్లంపాటి మౌర్యారెడ్డిలు రోగులను పరిక్షించి మందులు అందజేశారు.ముందుగా గ్రామదేవత శ్రీకలువాయమ్మ తల్లికి పూజలు నిర్వహించిన అనంతరం వైద్యశిబిరం ప్రారంభించారు.కలువాయికి చెందిన అల్లంపాటి వేణుగోపాల్‌రెడ్డితోపాటు పలువురు డాక్టర్ మస్తాన్‌యాదవ్ వైద్యవృత్తితోపాటు సమాజంలో చేస్తున్న సేవలను వారు కొనియాడారు. వైద్యశిబిరంలో పెద్ద ఎత్తున బోజన వసతి కల్పించారు.మస్తాన్‌యాదవ్ తనకున్న అపార అనుభవంతో నియోజకవర్గంలోని మండలాలలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఆప్రాంత వాసులకు వా ్యధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందని,ఆప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని మస్తాన్‌యాదవ్ తెలిపారు.ఈకార్యక్రమంలో అరిబోయిన మల్లికార్జునయాదవ్,ఎన్ శ్రీనివాస్‌యాదవ్, నాగినేని సురేష్‌నా యుడు ,బాబుజినాయుడు, కల్లపాడు సర్పంచ్ ప్రసాద్,టిడిపి తిరుపతి పార్లమెంట్ ఉపాద్యక్షులు కె నాగేంద్ర,టిడిపి అధికార ప్రతినిధి సంపత్‌రాజు,జిల్లా బిసి సంఘం నాయకులు బొమ్మి కిషోర్,చాట్ల మునిరాజా, హరిబాబుయాదవ్,సంకల రఘురామయ్య,తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వం పండరిభజనను గుర్తించాలి




**పొదలకూరు నవంబర్ 6 ప్రభాతవార్త** ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కళలను గుర్తించి కళాకారులు ,కళాబృందాలతోపాటు పండిభజనను కూడా గుర్తించాలని పొదలకూరు శివాలయంలో పండరిభజన గురువుల సమావేశం నిర్వహించారు.అన్ని కళలను గుర్తించి పోటీలు ఏర్పాటు చేయడం శుభపరిణామమని అదే విధంగాపండరి భజనను మాత్రం పోటీలో లేకుండా వుండడం చాలా బాధాకరమని వారు తెలి పారు.పండరిభజన ఇప్పటిది కాదని ఎన్నో ఏళ్ళ నుండి ఈకళ ఉందని అన్నారు.అన్ని కళలతో పాటు మా పండరి భజనను కూడా గుర్తించి ఈ పోటీలలో సంబంధించిన వారిని కూడా పాల్గొనే విధంగా ప్రభుత ం అదికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈకార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండాలల గురువులు,కళాకారులు పాల్గోన్నారు.

# జననేత జగనన్న ప్రజా సంకల్పయాత్రకు 5 ఏళ్ళు



**కలువాయి నవంబర్ 6 ప్రభాతవార్త** జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడి ్డ ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి ఐదు ఏళ్లు పూర్తి అయిందని వెంకటగిరి శాసనసభ్యులు మాజీ మంత్రి ఆనం రామనా రాయణరెడ్డి ఈ సందర్బంగా తెలిపారు. ఆదివారం స్దానిక బస్టాండ్ సెంటర్‌లో జడ్‌పిటిసి సభ్యులు బుల గాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పాల్గోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారీ కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు తినిపించారు.పాదయాత్ర సమయంలో ప్రజలతో మమేకమై ప్రజల కష్టాలు కళ్లారా చూసి ప్రజల అవసరాలు మ్యేనుపెస్టోగా మలచి ఇచ్చిన ప్రతి హామిని అమలు చేసిన ఏకైక ము ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆనం తెలిపారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు పట్టభద్రుల ఎన్నికల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.నేడు ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి నమోదు కార్యక్రమం ముగించడంతో అందరు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసు కోవాలని ఆనం తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్‌లక్ష్మీదేవి, సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరా మిరెడ్డి ,మండల ఉపాధ్యాక్షులు పెంచలనరసారెడ్డి, మండల మాజీ ఉపాధ్యాక్షులు మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,గ్రామ సర్పంచ్ పెంచలమ్మ, తహసిల్దారు సోమ్లానాయక్, ఎంపిడిఓ నారాయణ,ఎంఇఓ సుధీర్‌బాబు,తదితరులు పాల్గోన్నారు.

# ఫైవోవర్ వంతెనపై ట్రాఫిక్ విడుదల



**మనుబోలు, నవంబరు 6 ప్రభాతవార్త** గత ఐదు సంవత్సరాలుగా తిరుపతి జిల్లా గూడూరు, నెల్లూరు జిల్లా మనుబోలు మధ్య ట్రాఫిక్ ఇబ్బందులు సృష్టిస్తున్న జాతీయ రహదారికి ఆదివారం నుండి ఎట్టకేలకు లైన్‌క్లీయరైంది. గతేడాది ఇదే నెలలో వారం రోజుల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌సి కంపెనీ 134 కోట్లతో 3.6 కిలోమీటర్ల దూరం ఇక్కడ పనులు చేపట్టి గూడూరు-నెల్లూరు మార్గాన్ని పూర్తి చేశారు. ఫ్లైవోవర్ వంతెనపై ఆదివారం ట్రాఫిక్‌ను మళ్లించారు. 11 నెలల వ్యవధిలోనే ఎస్ఆర్‌సి ప్రాజెక్టు మేనేజర్ అశోక్ ఆధ్వర్యంలో ఇక్కడ శరవేగంగా ఫైవోవర్ వంతెన నిర్మించడం, నెల్లూరు మార్గానికి ట్రాఫిక్ మళ్లించడం, గూడూరు నుండి నెల్లూరుకు ఆదివారం ఫైవోవర్‌పైన శరవేగంగా వాహనాలు దూసుకుపోతూ అనుభూతికి లోనయ్యారు. ఇక ఎంత భారీ వర్షాలు కురిసినా ఆదిశంకర కాలేజి వద్ద ట్రాఫిక్ జామ్‌కావడం జరగదని ప్రాజెక్టు మేనేజర్ అశోక్ తెలిపారు. వచ్చే ఏడాది నవంబరు కల్లా నెల్లూరు టు చెన్నై వెళ్లే రోడ్డును పూర్తి చేస్తామని అశోక్ తెలిపారు.

# ప్రజాసంకల్ప యాత్ర ఓ సంచలనం



**అనంతసాగరం,నవంబర్6,ప్రభాతవార్త:** వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్ర కు ఆదివారంతో ఐదేళ్ళు పూర్తయిందని దేశరాజకీయాల్లోనే ఈ యాత్ర ఓ సంచలనం సృష్టించి చరిత్రకెక్కిందని వైసిపి నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య పేర్కొన్నారు. అనంతసాగరం మండ లం సోమశిల గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో దివంగత ముఖ్య మంత్రి నేత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధివద్ద 2017 నవంబర్6న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రకు అడుగువేశారని, ప్రనజల వద్దకు వెళ్ళి స్వయంగా వారి కష్టాలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చి హామీలనుమెనిఫెస్టోలో పొందుపరచి అధికారంలోకి రాగానే 98శాతం హామీలను మూడున్నర ఏళ్ళలోనే నెరవేర్చారన్నారు. 2024లో మళ్ళీ వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి విస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, వైసిపి నాయకులు గుండుబోయిన కృష్ణయ్య, ముక్కు మస్తాన్‌గౌడ్, ముక్కు సుబ్బరాయుడు, షేక్ కాలేషా, దంతోటి గంగయ్య, గుండుబోయిన రమణయ్య , వెంకటరమణ, బత్తల నరేష్, సుంకర వెంకట్రావ్ పాల్గొన్నారు.

# హరిత గృహాల్లో కాప్సికం సాగుభళా







**చేజర్ల,నవంబర్6,ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడంలో చెన్నైకి చెందిన శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అనే వ్యాపారవేత్త ఆదర్శంగా నిలుస్తున్నారు. చేజర్ల మండలం ఏటూరు సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో కోటిరూపాయల వ్యయంతో పాలిహౌస్‌ల నిర్మాణాన్ని చేపట్టారు. ఇందులో కాప్సికం సాగుచేస్తూ రూతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పెట్టుబడికి తగిన ఆదాయం లభిస్తుండడంతో తన వ్యవసాయ క్షేత్రంలో కాప్సికం సాగుకు ముందుకు వచ్చారు. ఓసూరు నుంచి 30,35రోజుల మొలకలు తెచ్చి పాలిహౌస్‌లో నాటుతారు. ఇందులో గ్రీన్, రెడ్, ఎల్లో రంగుల్లో కాపుకాస్తాయి. మొక్కలు తీసుకువచ్చే సమయంలోనే కలర్ కాప్సికం మొక్కలు ఎక్కువగా తెస్తారు. గ్రీన్ కాప్సికం అయితే మొక్క నాటిన 45రోజులకు కాపుకు వస్తుంది. ఈ పంట 7 నెలల వరకు దిగుబడి ఇస్తుంది. చెన్నై, బెంగుళూరు, విజయవాడ, వైజాగ్ మార్కెట్‌లకు వీటిని తరలిస్తున్నట్లు ఫామ్‌హౌస్ సిబ్బంది తెలిపారు. మార్కెట్‌లో గ్రీన్ కాప్సికం కేజీ 45నుండి 60రూపాయల వరకు ధర పలుకుతుంది. కలర్ కాప్సికం అయితే నాటిన 65రోజులకు ఎల్లో, రెడ్ కలర్లలో దిగుబడి మొదలవుతుంది. కలర్ మొక్కలు 9నెలల వరకు దిగుబడినిస్తాయి. కలర్ కాప్సికం ధర కేజీ మార్కెట్‌లో 100 నుండి 120రూపాయల వరకు పలుకుతుంది. పాలిహౌస్‌లో ఈ మొక్కల పెరుగుదల కోసం తాళ్ళు వేలాడదీస్తారు. తాళ్ళకి 36వేల రూపాయలు , కూలీలు 10వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. మూడేళ్ళకు ఒకసారి తాళ్ళు కట్టాలి. గ్రీన్ కాప్సికం అయితే ఎకరాకు 25నుంచి 30టన్నుల వరకు దిగుబడి నిస్తుండగా కరల్ కాప్సికం 30నుండి 35టన్నుల దిగుబడినిస్తుంది. అప్పుడప్పుడు మందులను పిచికారీ చేస్తారన్నారు. మొత్తం మీద ఎకరాకు 6లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుం దన్నారు. ఈ ఖర్చుతోపాటు 10మందికి ఉపాది దొరుకుతుంది. దీంతో కాప్సికం సాగు మండలంలో ఆదర్శంగా నిలుస్తోంది .

# యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



**అనంతసాగరం,నవంబర్6,ప్రభాతవార్త:** యువత చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో ముందుం డాలని డిఆర్‌డిఓ మాజీ చైర్మెన్, రక్షణ శాఖ సలహాదారుడు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతసాగరం మండలం పడమటికంభంపాడు, సోమశిల గ్రామాల్లో డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి సహకారంతో హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన డాక్టర్ జి.ఎస్.ఆర్ మినరల వాటర్ ప్లాంట్‌లను ఆయన ప్రారంభించారు. తొలుత హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ వారు మేళతాళాలతో గుండ్రా సతీష్‌రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం పడమటికంభంపాడు లోని మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికోసం హెల్పింగ్ ఆర్ట్ ్స విభాగంలోనే గ్రామ సర్పంచ్‌గా కత్తి లావణ్య ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. మహిమలూరులో కంభంపాడు గ్రామంలో జరగనున్న అభివృద్ధి పనుల గురించి హెల్పింగ్ హార్ట్స్ కార్యదర్శి పెంచలయ్య, సర్పంచ్ కత్తి లావణ్య లు సతీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే ఆయన స్పందించి గ్రామంలోని సమస్యల గురించి జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు దృష్టికి తీసుకెళ్ళగా పరిష్కరిస్తా మన్నారు. కంభంపాడును జిల్లాలో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని సభ్యులకు సూచించారు. హెల్పింగ్ హార్ట్స్ సేవలు రెండు రాష్ట్రాల్లో సహాయ సహకారాలు చేయడం గర్వించదగిన విషయమన్నారు. ఈకార్యక్రమంలోఆత్మకూరు ఆర్‌డిఓ ఎస్.కరుణకుమారి, హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వెం కటరమణారెడ్డి, అధ్యక్షులు వల్లూరు శ్రీనివాసు లు చౌదరి, కార్యదర్శి కత్తిపెంచలయ్య, ఎంఇఓ ఎం.బాలకృష్ణారెడ్డి,సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పలవిజయ్‌కుమార్, గ్రామనాయకులు సాంబయ్య నాయుడు, ముక్కు పుల్లయ్య, ముక్కు నాగరత్నం, జంజం నారాయణ, మాజీ ఎంపిటిసి సభ్యులు వద్దిపోయిన లక్ష్మీరెడ్డి, మండల టిడిపి యువత అధ్యక్షులు చల్లా నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కచ్చేరిమిట్ట వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాస కళ్యాణం





**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** కావలి పట్టణం కచ్చేరిమిట్ట బాలాజీనగర్‌లో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రముఖ వైశ్య వ్యాపారస్తులు తిరివీధి కుటుంబం ఆదివారం కార్తీక మాస సందర్బంగా స్వామి వారి కళ్యాణాన్ని కనుల విందుగా జరిగింది. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పూజారి సాయి రామాచార్యులు, వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో తిరివీధి విహారి, కావ్య, తిరివీధి వీరబ్రహ్మయ్య,తిరివీధి వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, సులోచన, మారుతిలు స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు.

# కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి



**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** కార్తీక పౌర్ణమి సందర్బంగా తెల్లవారుజామున సముద్ర స్నానానికి మోటార్‌సైకిళ్లపై వెళ్లే వారు విధిగా హెల్మెట్ ధరించాలని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్ తెలిపారు. ఆదివారం ఆయన హెచ్చరికలతో కూడిన సూచనలు అందజేశారు. అతివేగంగా మోటార్‌బైక్‌లపై వెళ్లకూడదన్నారు. సముద్ర స్నానం చేసే సమయంలో విలువైన వస్తువులు, ఆభరణాలు జాగ్రత్తగా భద్రపర్చుకోవాలన్నారు. పిల్లలు సముద్రంలోకి వెళ్లకుండా, తప్పిపోకుండా చూసుకోవాలన్నారు. సముద్రం లోపలకి, లోతుకు వెళ్లకుండా ఒడ్డునే స్నానం చేసుకొని రావాలన్నారు. దేవాలయం దర్శనం చేసే సమయంలో జేబు దొంగలు, చైన్ స్నాచర్లు చుట్టు తిరుగుతుంటారని వారి బారినపడకుండా వస్తువులు, ఆభరణాలు భద్రపర్చుకోవాలన్నారు. సముద్ర తీరం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏమైని ఇబ్బంది కలిగితే పోలీస్ సహాయ సహకారాలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కావలి రూరల్, బిట్రగుంట, అల్లూరు,దగదర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

# డాక్టర్ రామస్వామిని సత్కరించిన కందుకూరు డివిజన్ గ్రామీణ వైద్యులు



**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామిని కందుకూరు డివిజన్ గ్రామీణ వైద్యుల సంఘం నేతలు దుశ్శాలువాలతో, పూలమాలలు, పూలకిరీటంతో ఘనంగా సత్కరించారు. ది గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొచ్చెర్ల గోవిందస్వామి ఆధ్వర్యంలో కందుకూరు డివిజన్ గ్రామీణ వైద్యుల సంఘం నేతలు ఆదివారం కావలి డాక్టర్ రామస్వామి వైద్యశాలకు తరలివచ్చి ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు ద్రోణాదుల సింగయ్య, కందుకూరు డివిజన్ అధ్యక్షులు కె.రామరాఘవులు, కందుకూరు పట్టణ అధ్యక్షుడు స్వర్ణ తిరుమలరావు, పట్టణ ఉపాధ్యక్షులు జనార్ధన్, సీనియర్ గ్రామీణ వైద్యులు నరసింహం, రమేష్, బాషా, తదితరులు పాల్గొని మాట్లాడారు. కొవిడ్-19 విపత్కర సమయంలో డాక్టర్ రామస్వామి వైద్యశాలలో కొవిడ్ బాధితులకు రౌండ్‌దిక్లాక్ వైద్య సేవలందించిన ఘనత డాక్టర్ రామస్వామికే దక్కిందన్నారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి డాక్టర్ రామస్వామిని ఒక్కర్నే ఎంపిక చేసి గవర్నర్ సత్కరించడం గర్వకారణమన్నారు. కేక్‌పై ఆయన చిత్రాన్ని రూపొందించి డాక్టర్ రామస్వామి చేతుల మీదుగా కేక్‌ను కట్ చేయించి అభినందనలు తెలిపారు.

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు



**ఇందుకూరుపేట నవంబర్ 6, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కోవిడ్ నిబంధనలు పాటిస్తు కన్వీనర్ గణేషం కల్పనమ్మ ఆద్వర్యంలోసర్వమత ప్రార్ధనలు జరిగాయి. ముందుగా కోర్ కమీటి సభ్యులు జి.వి రామిరెడ్డిజి . విజయమ్మ,మహాత్మాగాందీ విగ్రహానికి, పొనకా కనకమ్మ విగ్రహాలకుఖాదీ మరియు నూలుమాలలు సమర్పించారు. కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డిపిల్లలకు గాంధీ ఆశయాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ఎంసి మెంబర్ గుణపాటి ప్రసాద్‌రెడ్డి, కోర్ కమీటి సభ్యులు గణేషం సుమంత్‌రెడ్డిగణేషం దయాకర్‌రెడ్డి, గంపల మంజులా,పల్లిపాడు గ్రామ సర్పంచ్ రెడ్డిపోగుసుధాకర్, కమీటి సభ్యులు షేక్ అల్లాబక్ష, కందికట్టు రాజేశ్వరీ, గంట విజయశ్రీ కరణం సుభాషిణి, స్కూల్ విద్యార్ధులు పాల్గోన్నారు.

## సాయి మందిరంలో బాలవికాస్



**బిట్రగుంట, నవంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండల కేంద్రమైన బోగోలులోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఆదివారం బాలవికాస్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన్నట్లు మందిర నిర్వాహకులు డాక్టర్ ఆనంద్‌సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు మానసిక ఉల్లాసం, విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువల్ని పెంపొందించేందుకు రూపొందించినట్లు ఆయన తెలిపారు.ఇక నుండి ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. దీనిపై ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇందులో భాగస్వామ్యం చేసి విజమవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## దుర్బర జీవిత గడుపుతున్న నరసాపురం ప్రజలు



**ఇందుకూరుపేట నవంబర్ 6 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని నరసాపురం గ్రామంలోని నివాసం ఉంటున్నపచ్చబొట్ల శ్రీనివాసులు తన నివాసంలోకి పక్క పొలంలో నుండి వర్షపు నీరుఇండ్లలోకి ,చుట్టుపక్క నివాసాలకు ఎక్కువ నీరు రావడంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వారి నివాసాల పక్కనే 40 ఏకరాల రైతు పొలం సాగుచేస్తున్నారని తెలిపారు. వర్షం నీరు పోయేందుకు కాలువలు పూడిక తీయకపోవడంతోవర్షం పడితే తమ నివాసాలు పూర్తిగా జలమయం అవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఏటా ఇదే ఆనవాయితీగా మారిందని తమకు సంబంధించిన ప్రహారి గోడలు సైతం పడిపోయాయనితమ నివాసాల గోడలు కూడా నాని రేపోమాపో అన్నట్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నీళ్లలో ఉండే పాములు,కప్పలు, తమకు తీవ్ర భయాన్ని కలిగిస్తున్నాయని అన్నారు.ఇకనైనా సంబంధిత రైతు స్పందించి కాలువ తవ్వించి నీళ్ల తమ నివాసాలలోకి రాకుండా అడ్డుకట్ట వేయాలని సంబందిత ఇరిగేషన్ శాఖా అధికారులు స ్పందించి త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## పారదర్శకంగా పొదుపు లెక్కలు



**కోవూరు, నవంబరు6 ప్రభాతవార్త :** పొదుపు లెక్కలు పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతో తొలి విడతగా ఆరు మంది పొదుపు సభ్యులను ఎంపిక చేసి వారికి రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెలుగు ఏపీఎం స్వామి అన్నారు. ఈ మేరకు గ్రూపు సభ్యులందరికీ ప్రత్యేకంగా అవగాహన కల్పించి బ్యాంకుల ద్వారా ఏయే రుణాలు తీసుకున్నారు, ఎంతవరకు చెల్లించారు అనే విషయాలను పొదుపు గ్రూపులకు తెలియజెప్పడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఓటుకు సంబంధించి వివరాలు పరిశీలన



కోవూరు, నవంబరు6 ప్రభాతవార్త : కోవూరు మండలానికి సంబంధించి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఆదివారం నాటికి 18 పారంకు సంబంధించి ఆన్‌లైన్‌లో 1280, ఆఫ్‌లైన్‌లో 724 ఫారం-19కి సంబంధించి ఆఫ్‌లైన్‌లో 58 ఓటు హక్కు సంబంధించి నమోదు పత్రాలను స్వీకరించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. మొత్తం దీనికి సంబంధించి నిశితంగా పరిశీలించి మొత్తంవచ్చిన వివరాలను నమోదు చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాదం

**కొండాపురం,నవంబర్6,ప్రభాతవార్త:** సమాజంలో మాదకద్రవ్యాలు వినియోగించడం ద్వారా యువత నిర్వీర్యమౌతుందని కావలి న్యాయస్తానాల మాదకద్రవ్యాలవినియోగం నషేదచట్టం సలహాసభ్యులు ఎం.మాల కొండారెడ్డి అన్నారు.యువత నల్లమందు,గంజాయి,బ్రోన్‌షుగర్ తదితర మత్తుపదార్తాలు సేవించడంవల్ల యువత నిర్వీర్యమౌతుందని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజాప్రతినిధులు అదికారులు పౌరసంస్తలు, ఎక్సైజ్‌శాఖ, కలసికట్టుగా గ్రామాలలో ప్రజలను యువతను మత్తుపానీయాలు సేవించడంవల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించి చట్టాన్ని పటిస్టంగా అమలు చేసేవిదంగా కృషిచేసి ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణానికి కృషిచేయాలని ఆయన కోరారు.

## పాడి రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, నవంబరు6 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతుల్లో పశుసంవర్ధక శాఖ సహాయకులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ మాధవీలత అ న్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో ప శు సంవర్ధక శాఖ సహాయకులకు ఇస్తున్న శిక్షణ పూర్తయింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో పని చేస్తున్న పశుసంవర్ధక శాఖ సహాయకులు వారి వారి పరిధిలో పా డిరైతులను గుర్తించి ఎదకు వచ్చిన పశువులకు మేలుజాతి పశు వులకు సంబంధించిన వీర్యా న్ని అ ందించడం వలన ఏ విధమైన ఉపయోగాలు ఉన్నాయో వారికి వివరించాలన్నారు. ప్రధానంగా మేలు జాతి పెయ్యదూడల ఉత్పత్తి చేయాలన్నదే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. వెటనరీ ఏవో సజ్జార్ ఉన్నారు.

## డిసెంబర్ 10వ తేది వరకు అన్నదానం



**కోవూరు, నవంబరు6 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో అయ్యప్ప దీక్ష పూనిన వారికి డిసెంబర్ 16వ తేది వరకు దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు వి. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆలయ ప్రాంగణంలో అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వాయగండ్ల సుధాకర్-రమణమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు జగదీష్ స్వామి, తదితరులు ఉన్నారు.

## హిట్లర్ పాలనను తలపిస్తున్న జగన్

**నెల్లూరు నవంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** చేతకాని తనంతో ప్రజలకు సరైన పాలనను అందించలేక జగన్ పాలన హిట్లర్ పాలనను తలపిస్తోందని నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళా అధ్యక్షురాలు పనబాక. భూలక్ష్మి ఆదివారం ఒ ప్రకటనలో మండిపడ్డారు. చంద్రబాబునాయుడు బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నందిగామలో పర్యటిస్తుంటే వైసీపీ మూకలు రాళ్ళ దాడి చేయడం జగన్ రాక్షసపాలనకు నిదర్శనమన్నారు. టీడీపీకి ప్రజాధరణ పెరుగుతుండడంతో అది ఓర్వలేని వైకాపా నాయకులు ఆయనపై దాడులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. జాతీయ పార్టీ అధ్యక్షుడికి రక్షణ కల్పించలేని పోలీసులు, ప్రభుత్వం ఇక ప్రజలకు రక్షణ రాష్ట్రంలో ఎక్కడ ఉందన్నారు. గతంలో మానేత ఇలాగే ఆలోచించి ఉంటే జగన్ పాదయాత్ర చేసేవాడాని పనబాక ప్రశ్నించారు. మీరు దాడులు చేయించినంత మాత్రాన చంద్రబాబు యాత్రలు ఆగవన్నారు. వైకాపా చేసే అఘాయిత్యాలు ప్రజలు గమనిస్తున్నారని రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారని ఆమె అన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం



**వింజమూరు,నవంబర్6,ప్రభాతవార్త:** శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రసన్నారెడ్డినగర్‌లో వేంచేసియున్న హరిహరపుత్ర అయ్య ప్ప స్వామి ఆలయంలో కార్తీక మాస అన్నదాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా 10వ రోజు ఉభయదాతలు సూరం హజరత్‌రెడ్డి - ధనలక్ష్మిలు , సూరం రామిరెడ్డి-సీతమ్మ దంపతులు , వారి కుటుంబ సభ్యులు వినోద్‌కుమార్‌రెడ్డి, సుస్మిత, విజయకుమార్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి నవీన్‌కుమార్ విగ్నేశ్వరుని అష్టోత్రం, సుబ్రహ్మణ్యం స్వామి పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి పూజను నిర్వహించారు. గురుస్వాములు చేబ్రోలు వసంతరావ్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయంలో వివిధ మాలధారులకు ఈనెల 23వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉభయకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించి విరాళాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడిసి ప్రసాద్, దేవర ,మస్తాన్‌రెడ్డి, పూర్ణా, డివి, , మనం హరీష్, వెలుగోటి కృష్ణ, అయ్యప్పమాలధారులు, శివమాలధారులు, గోవింద , భవాని మాలధారులు పాల్గొన్నారు.

## టిడిపి మండల సర్వసభ్య సమావేశం

**ఉదయగిరి నవంబర్ 6 ప్రభాతవార్త** ఉదయగిరి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింతనబోయిన భయ్యన్నయాదవ్ ఆద్వర్యంలో చెంచల బాబు అతిది గృహంలో సర్వసభ్య సమావేశం ఈ నెల 7 వ తేదిజరగ నున్నట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తెలు గుదేశం పార్టీఉదయగిరి ఇన్‌చార్జి మాజీ ఎమే ్మల్యే బొల్లినేని వెంకటరా మారావు, ఉదయగిరి మాజీ ఎమే ్మ ల్యేకంభంవిజయరామిరెడ్డి,మాజీ జడ్ పి చైర్మెన్ చెంచలబాబుయాదవ్, ఈ సర్వసభ్య సమావేశానికి హాజరౌ తారని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకు లు,గ్రామ కమీటి సభ్యులు కార్యకర్తలు పాల్గోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు కోనసాగుతున్న అన్నదానం

**రాపూరు, నవంబరు 6 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కర్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు 12 వ రోజైన ఆదివారం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు,గంగాజలం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అనంతరం మద్యాహ్నంరాపూరులోని కొత్తపేటకు చేందిన కోడవలూరు విజయశేఖర్, యామినీ చంద్రిక దంపతులు స్వాములకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహావిష్ణువు ఆలయ ధ్వజస్థంబానికి అకాశ దీపం వెలిగించారు. అనంతరంస్వామి వార్ల ఆలయంలో అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వాములకు సిద్దలయ్య సెంటర్ అయ్యప్ప స్వామి భక్త బృందం స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యమంలో పాల్గోని పూజలునిర్వహించి బిక్ష స్వీకరించారు.

## బీసీలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు



**నెల్లూరు టౌన్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 35 గిరిజన తెగలలో 35 లక్షల మంది జనాభా ఉంటే వారిని అభివృద్ధి చేయకుండా అభివృద్ధి చెందిన బిసి ఎ కేటగిరీలో ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని, ఈ ఆలోచనను విరమించుకోవాలని ఏపి యానాది గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బూదూరు కేశవరాం కోరారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబరు 52ను రద్దు చేయాలని, అలాగే శ్యామ్యూల్ ఆనంద్ ఏకసభ్య కమిషన్‌ను రద్దు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మలికి చెంచయ్య డిమాండ్ చేశారు. సోమవారం నెల్లూరులో జరిగే గిరిజన మహా ధర్నాకు ఉద్యోగుల సంఘం సంఘీభావం ప్రకటిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చవుటూరు కృష్ణయ్య, తలపల శేఖరయ్య, చిట్టిబాబు, వి.రవి, ఎం.రవి, శ్రీమంతుల మురళీ, యాతాసి మురళీ తదితరులు పాల్గొన్నారు.

RAMIREDDY SUBBARAMI REDDY ENGINEERING COLLEGE
(Approved by AICTE, Permitted by Govt. of A.P. & Affiliated to JNTU Anantapur)
N.H.-16, Kadanuthala (V), Bogolu (M), Kavali-524142, SPS Nellore (Dt.)
Non-minority Institution :: Ph:08626-297655, Mobile: 9640832229, 9948189711
ECET Code: RSRN Website: www.rsrec.edu.in

ECET-2022 'SPOT' ADMISSIONS (II B.Tech., Lateral Entry)

The spot admissions will be conducted for the following ECET-2022(II B.Tech.. Lateral Entey) Vacat Seats.

Eligibility Criteria: Who have not taken admission anywhere in II B.Tech., Lateral Entry and Diploma/ B.Sc., holders securing not less than 45% for OC and not less than 40% for BC/SC/ST in aggregate.

VACANCY POSITION

| Course(B.Tech) | CSE | ECE | CIVIL | AID |
|---|---|---|---|---|
| No. Of Vacant Seats | 7 | 12 | 43 | 6 |

The interested condidates of any category (OC/BC/SC/ST) can attend for spot admissions on 08-11-2022 (Tuesday) between 10.00 AM to 4.00 PM in the college office with all original certificates and processing fee. The admissions will be conducted as per the guidelines prescribed by the APSCHE.

For Admission details Contact: 9948189711
Date: 06.11.2022
Sd/- Principal

## ప్రజాసంకల్ప యాత్ర సంబరాలు



**వింజమూరు, నవంబర్6, ప్రభాతవార్త:** నేను విన్నాను, నేను ఉన్నాను అని జగనన్న ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్ళు పూర్తయిన సందర్భంగా వైసిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. స్థానిక బంగ్లాసెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహం వద్ద భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, సర్పంచ్ నల్లగొండ్ల సృజనలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోరి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి 2017 నవంబర్‌లో ఇడుపులపాయనుంచి ఇచ్ఛాపురం వరకు ప్రజా సంకల్ప యాత్రను ప్రారంభించి ప్రజా సమస్యలను తెలుసుకొని 2019లో వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి పేరుప్రఖ్యాతలను సంపాదించాడన్నారు. రైతులకు , పొదుపు మ హిళలకు ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేసి చరిత్రలో నిలిచిపోయాడన్నారు. భారతదేశ చరిత్రలోనే ఏరాష్ట్రంలో కూడా చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్ష పైచిలుకు ఉద్యోగాలను కల్పించి ప్రజా సంక్షేమ పాలనను అందిస్తూ ప్రజలమన్ననలను పొందుతున్నాడన్నారు. మరికొన్ని కాలాల పాటు దేవుని ఆశీస్సులు పొంది మరికొన్ని కాలాల పాటు జగన్ ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సోషల్‌మీడియ కోకన్వీనర్ లెక్కల సుధాకర్‌రెడ్డి, నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, భోజనపు గోపి ,ఎంపిటిసి సభ్యులు యాకసిరి భవాని, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనంగి శీనయ్య, తలసాని నర్సింహారెడ్డి, తాడికొండ సురేష్, లక్కు రమణారెడ్డి, టి.రాజు, వాణి, వంగాల శ్రీనివాసులు, యల్లాల రమణారెడ్డి, గిరి, మహేష్ ,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాముకాటుతో మంచమెక్కిన నాగరాజు



**ఉదయగిరి నవంబర్ 6 ప్రభాతవార్త** ఆయనొక నిరుపేద.... చిన్న బంకు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు....పదిహేను రోజల క్రి తం రక్తపింజరి పాము కాటు వేసింది... ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందాడు. అదికాస్తా ఇన్‌పెక్షన్ అయింది. ప్రస్తుతం ప్రవేటు వైద్యశాలలో చూపించుకోవాలంటే స్థోమత లేదు.మంచానికే పరిమితమైయ్యాడు... కుటుంబం గడవడం కూడా కష్టంగా ఉంది. తనని ఆదుకోవాలంటు నాగరాజు అందర్ని అభ్యర్ధిస్తున్నాడు. ఉదయగి మండలంలోని కుర్రపల్లి బిసి కాలనీకి చెందిన బత్తల నాగరాజు చిన్న బంకు పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.ఈక్రమంలో అక్టోబర్ 24 న కాశీనాయన సెంటర్‌లోని తన బంకులో కూర్చుని ఉండగా రక్తపింజరి కాటువేసింది.పాము కాటుకు గురైన నాగరాజులను ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అక్కడ వైద్య పొందాడు.మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు ప్రభుత్వ హాస్పటల్‌కి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వారు అక్కడ నుండి నెల్లూరు పెద్దాసుపత్రికి తరలించారు. నెల్లూరు జిజిహెచ్‌లో నాగరాజును వారం రోజులు పాటు ఉంచుకొని వైద్యం అందించినా పాటు కుట్టిన కాలుకు బొబ్బలు లేచి కాలు ఇన్‌పెక్షన్అయింది. ఇన్‌పెక్షన్ కాగా ఎంతకి ఆరోగ్యం మెరుగుపడక పోవడంతో నెల్లూరులోని ఒ ప్రవేటు వైద్యశాలలో చేరడం జరిగింది.అక్కడ అతను వైద్యం తీసుకుంటున్నారు.ప్రవేటు వైద్యశాలలో వైద్యం ఖర్చు భరించలేని స్థోమతలో నాగరాజున్నారు. మనస్సు వారు తనను ఆదుకోవాలని నాగరాజు అభ్యర్ధిస్తున్నాడు.

## గెస్టెప్యాకల్టీకి ధరఖాస్తు చేసుకోండి

**రాపూరు నవంబర్ 6 ప్రభాతవార్త** రాపూరులోని ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ అద్యాపక పోస్టు కు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ అరుణకుమార్ తెలిపారు.గెస్టె ప్యాకల్టీ ప్రతిపాదికన ఈ నియామకాలు జరుగుతాయని అన్నారు.ఈ పోస్టుకు ఎంకాం నందు 55 శాంతం మార్కులు సాధించిన వారు అర్హులని నెట్ ,పిహెచ్‌డి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.అర్హులైన వారు 8 వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు కళాశాలలో డైరక్టగా నిర్వహించే ఇంటర్వ్యూకు వారి ఒరిజనల్ సర్టిఫికేట్‌తో హాజరుకావాలని ఆయన కోరారు.

## మోదేపల్లికి ఆనం పరామర్శ



**చేజర్ల,నవంబర్6,ప్రభాతవార్త:** చేజర్ల మండలం చిత్తలూరుకు చెందిన మోదేపల్లి నవకృష్ణచౌదరిని వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల నవకృష్ణచౌదరి అనారోగ్యంతో బాధపడుతుండడంతో రామనారాయణరెడ్డి ఆదివారం రాత్రి చిత్తలూరుకు వచ్చి నవకృష్ణచౌదరి కుటుంబాన్ని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు మాజీ సర్పంచ్ మోదేపల్లి పెంచలనాయుడు, మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అంకభూపాలపురం భూములు పేదలకు పంచాలి




**వలేటివారిపాలెం నవంబరు 6, ప్రభాతవార్త** మండలంలోని అంకభూపాలపురంలోని చింతమానుచేను భూములను అర్హులైన పేదలకు పంచాలని సీపీఎం నేతలు మాదాల రమణయ్య, జీవీబీ కుమార్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.ఆదివారం వలేటివారిపాలెంలో మండల సమావేశం నిర్వహించారు.స్దానిక నేత దువ్వూరిజాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు పాల్గొని కేంద్రరాష్ట్రప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేకకార్యక్రమాలను తప్పుపట్టారు. ప్రభుత్వ రంగసంస్దలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టడం ఆక్షేపణీయమన్నారు. అంకభూపాలపురంలోని చింతమాను చేను ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.ఔట్ సోర్సింగు ఉద్యోగులన రెగ్యులర్ చేయాలిని, రైతుల మోటార్లుకు విద్యుత్ మీటర్లు అమర్చాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలిన డిమాండ్ చేశారు. వీటితోపాటు ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారు కోరారు

## వేడుకగా గంధమహోత్సవం



**బుచ్చి నవంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఖాజానగర్‌లో గౌస్ ఆజెం ట్రస్టు తరపున స్థాపింపబడిన " ఆస్తానాయె ఖాదరియా " నుండి ఆస్తాన పీఠాదిపతి ఖాజా అబుల్ ఇర్ఫా న్‌షామహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఖాలిదిఖాదరి నాయకత్వంలో పెద్ద ఎత్తున గంధమహోత్సం నిర్వహించారు. మేళతాళాలతో బొగదాగ్ నగరంలో వెలసియున్న సుప్రసిద్ధ సూఫీ సిద్దాంత మత గురువైన హజరత్ గౌస్ ఆజెం దస్తగిరి రహమతుల్లాహి అలైహ్ వారి గంధోత్సవం అత్యంత వైభంగానిర్వహించారు. సూఫీ సిద్దాంత మత గురువులు, భక్తులు గ్రామప్రజలు పెద్ద ఎత్తున ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున సహపంక్తి బోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిగీతాల పాటకచ్చేరి నిర్వహించారు.

## ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



**ఉదయగిరి నవంబర్ 6 ప్రభాతవార్త** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ఆదివారంతో 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆయన క్యాంపు ఆఫీస్‌లో భారీ కేకు కట్ చేసి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని కష్టాలు వచ్చినా సంకల్పయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని హామి ఇచ్చిన విధంగా నవరత్నాల పేరుతో ప్రతి హామిని నెరవేరుస్తు ఆదర్శ ముఖ్యమంత్రిగా ముందుకు సాగుతునా న్నరని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కమీటి కార్యదర్శి శాంతకుమారి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపుకు కార్యకర్తల కృషి ఎంతో అవసరం



**కావలి రూరల్, నవంబరు 6 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ ఒట్టూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మాలేపాటి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాలేపాటి సుబ్బానాయుడు అన్నగారిపాళెం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యాచరణపై చర్చించారు. సలహాలు, సూచనలు అందజేశారు. ఓటరు జాబితాపై అవగాహన కలిగి వుండాలని తెలిపారు. ఓటర్ల వెరిఫికేషన్ చేసి టిడిపి నియమించిన బూత్ కన్వీనర్లు ప్రతి ఓటరుతో మమేకమై వుండాలన్నారు. ప్రతి కార్యకర్త రోజులో కొంత సేపు పార్టీకి పనిచేస్తే గెలుపు సులభతరమవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. ఎటువంటి సమయంలోనైనా అండగా వుంటానని మాలేపాటి కార్యకర్తలకు, నాయకులకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, నాయకులు బడుగు వెంకయ్య, పులి సుధాకర్, వాయిల శ్రీనుబాబు, తుళ్ళూరు సుధాకర్, పెనుబాపల వెంకటేశ్వర్లు, పులి రమేష్ యాదవ్, పులి శివ, లక్ష్మణరావు, మోర్ల సురేష్‌గౌడ్, మస్తాన్, నరసింహం, అప్పనగారి పరమేశ్వరరావు, అప్పాడి నాగరాజు, శ్రీనివాసులు, నాసిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి రాపిడ్, బ్లిజ్ ఓపెన్ చదరం పోటీలు



**కోవూరు నవంబర్ 6 ప్రభాతవార్త** పిఎస్‌ఆర్ నెల్లూరు చెస్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వ హించన పోటీలలో జిల్లా స్థాయి రాపిడ్ బ్లిజ్ ఓపెన్ చదరంగం పోటీలు కోవూరులోని శ్రీచైతన్య టెక్నోస్కూల్ నందు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో నెల్లూరు జిల్లా నలుమూలల నుండి చదరంగం క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారు. ఈపోటీలలో మొదటి రెండు స్థానాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను డిసెంబర్ నెలలో నంద్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు జిల్లా తరపున ప్రాతి నిధ్యం వహిస్తారని నెల్లూరు చెస్ అసోసియేషన్ కార్యదర్శి పి మస్తాన్‌బాబు తెలిపారు. రాపిడ్ విభాగం నుండి విజేతలుగా సిహెచ్ శ్రీనివాసులు, దార్ల హరిబాబు, బ్లిజ్ విభాగం నుండి వేముల ప్రద్యుమ్న లక్ష్మీ ( కొత్త వంగల్లు), సిహెచ్ . శ్రీనివాసులు ( నెల్లూరు) అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిఫల్ హనుమంతరావు, డీన్ పెంచలబాబు, చేతుల మీదుగాబహుమతులు అందుకున్నారు.

## ముసునూరులోని అయ్యప్ప దేవస్థానం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** కావలి సమీపంలోని ముసునూరులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం నిర్మాణ పనులను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఆలయ కమిటీ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఆదివారం ఎమ్మెల్యే నిర్మాణ పనులను పరిశీలించారు. పలు సూచనలు అందజేశారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, నవంబరు6 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లు వారికి కేటాయించిన విధులు , బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించేలా దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం సంబంధించి ప్రత్యేక వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత కలిగిన వారికి అందాలన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు. ఎంపీడీవో శ్రీహరి, ఆత్మ చైర్మన్ జెట్టి శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి స్పందన వేదిక



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ డి.హరిత ఆకాంక్షించారు. సోమవారం కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, అనంతరం కార్యాలయంలో కమిషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత వరకు త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

## దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం



**నెల్లూరు టౌన్, నవంబరు 6, ప్రభాతవార్త:** స్థానిక మినీ బైపాస్ రోడ్డులోని పద్మావతి కమ్యూనిటీ హాలు నందు ఆదివారం నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ నూతన కార్యవర్గ ప్రమణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా విజయమహల్ సెంటర్‌లోని జ్యోతిరావ్‌పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలతో సత్కరించి పాదయాత్రగా పద్మావతి కమ్యూనిటీ హాలు వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర దేవాంగ సంఘ అధ్యక్షులు కర్ణా నాగరాజు, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్రలు మాట్లాడుతూ దేవాంగుల అభివృద్ధి కొరకు సంక్షేమ సంఘం వారికి తమ వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. దేవాంగ చేనేతలకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. కార్యవర్గంలో నూతనంగా ఎన్నికైన దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మన్నెం సతీష్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం దేవాంగ రచయితలకు, గాయకులకు సన్మానం ఏర్పాటు చేసి దేవాంగ గీతాల సీడీని ఆవిష్కరించారు. అనంతరం కోవూరుకు చెందిన దేవాంగ పేద విద్యార్థికి ఇంటర్మీడియట్‌కు గాను నూతన అసోసియేట్ అధ్యక్షులు సజ్జా వెంకటసురేష్ రూ.1,20,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు పులిరామచంద్రయ్య, మన్నెముద్దు శ్రీనివాసులు, సురేష్, పముజుల ఆంజనేయులు, నరసింహ స్వామి, ముక్తాల నరేంద్ర, జక్కల సురేష్, కొండా మాధవయ్య, మారెం మురళీకృషణ, శివకుమార్, చందనబ్రదర్స్ అధినేత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన వెంకటరమణ



**నెల్లూరు టౌన్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బహుజన ప్రజా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య ఆదివారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పేదలందరికీ సమన్యాయంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నెల్లూరు నగరంలోని మంత్రి ఇంటిలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పేదల అభివృద్ధికి సంక్షేమ ఫలాలు అదేవిధంగా కృషి చేయాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కాకాణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బహుజన ప్రజా సంఘం కార్యకర్తలు రాఘవ, అనీల్, లోకేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలన్ని ఏకమైనా జగనన్నను ఏమి చేయలేవు



**కావలి, నవంబరు 6 ప్రభాతవార్త** ప్రతిపక్షాలన్ని ఏకమై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా జగనన్న ప్రభుత్వాన్ని ఏమి చేయలేవని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కావలి పట్టణం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై వున్న వైఎస్ విగ్రహం వద్ద ఆదివారం జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా వైసిపి పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కేక్‌ను కట్ చేసి అందరికి అందజేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనదైన శైలిలో టిడిపి, జనసేన పవన్‌కళ్యాణ్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి ప్రజల కష్టసుఖాల్ని తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రజారంజక పాలన చేశారన్నారు. తండ్రి బాటలో తనయుడు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి ప్రజల హృదయాల్ని దోచుకున్నారన్నారు. ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన జగనన్న రెండు సంవత్సరాలలోనే 98.4 శాతం ఇచ్చిన హామీల్ని నెరవేర్చారన్నారు. హామీ ఇవ్వని పనులు ఎన్నో చేసి చూపించారన్నారు. జగనన్న చేస్తున్న రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని చూసి తట్టుకోలేక 10-20 ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసేలా కుట్రలు పన్నుతున్నారన్నారు. జగనన్న జనబలం ముందు ఈ కుట్రలు, కుతంత్రాలు పనిచేయవని హెచ్చరికలు చేశారు. మెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేసి హుందాగా నడుచుకున్నాడన్నారు. ఆయన సోదరుడు రాజకీయాల్లోకి వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. ఆయనకు రాజకీయ లక్షణాలు లేవన్నారు. సినిమా డైలాగులతో నోటి కొచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. ఈ సినిమా నటుడు చంద్రబాబునాయుడు పంచన చేరి అవాకులు, చెవాకులు పేలుతున్నాడన్నారు.

రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రి అని తెలిపారు. ప్రజలందరూ జగనన్నకు అండగా వుండాలన్నారు. జగనన్న ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

కావలి నియోజకవర్గంలో ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు, రుద్రకోట సమీపంలో విమానాశ్రయంలు ఏర్పాటవుతున్నాయన్నారు. 55 కోట్లతో కావలి ట్రంకురోడ్డు ఆధునీకరణ జరుగుతుందన్నారు. ఇవన్ని పూర్తయిన నాడు కావలి కనకపట్నం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలో పడకేసిక పారిశుధ్యం



**నెల్లూరు, నవంబరు6 ప్రభాతవార్త-విద్య** నగరంలోని అన్నీ డివిజన్లలో పారిశుద్యం పడకేసిందని , అధికారులు పూర్తిగా మొద్దు నిద్రలో ఉన్నారని జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన నగరంలోని బాలాజీనగర్, ఏసీనగర్, ఉయ్యాల కాలువ సెంటర్, మసీదు సెంటర్ తదితర ప్రాంతాల్లో స్థానిక జనసేన నాయకులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బాలాజీ నగర్ ప్రాంతంలో సైడు కాలువలు పూర్తిగా మురుగుతో నిండిపోయాయని తెలిపారు. ఏసీ నగర్ ప్రాంతంలో మంచి నీటి సమస్య అధికంగా ఉందన్నారు. అలాగే బాలాజీ నగర్‌లో శానిటైజేషన్ సమస్య అధికంగా ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. వానాకాలం కావటంతో అధికారులు మౌళిక సదుపాయాలు, శానిటైజేషన్ తదితర అంశాలపై పూర్తిస్థాయిలో శ్రద్దవహించాలని కోరారు . నగరంలో విషజ్వరాలు ప్రభలుతున్న దృష్ట్యా అన్నీ సైడు కాలువల్లో ఆయిల్‌బాల్స్ పంపిణీ, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. పన్నులపేరుతో కోట్ల రూపాయలు ప్రజ లనుండి వసూళ్లు చేస్తున్న ప్రభుత్వం, కార్పొరేషన్‌లు ప్రజా సమస్యల పరిష్కారానికి పూకుకోకపోవటం దారు ణమన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలను అదికారులు పరిష్కరించాలని, లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళణ చేపతామని హెచ్చరించారు. తమ అధినేత సమావేశానికి స్థలం ఇచ్చారన్న అక్కసుతో ఇప్పటి ప్రాంతంలో వైకాపా నాయకులు స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా పవన్‌శక్తిని అడ్డుకోలేరని స్పష్టంచేవారు. నాయకులు కృష్ణారెడ్డి, రవికుమార్, శ్రీపతి రాము, దాసరి రాము, అక్కిశెట్టి శ్రీధర్, సుబ్బు, చిన్ని, పృధ్వి, వినయ్‌కుమార్, ఆలియా పాల్గొన్నారు.

## పేదల జీవితాలు మెరుగుపరిచేందుకే ప్రజా సంకల్పయాత్ర



**సైదాపురం, నవంబరు 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పేదల జీవితాలను మెరుగుపరిచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారని మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్ర ఆదివారంతో ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నాటి పాదయాత్ర స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనను అభినందిస్తూ మండల కేంద్రమైన సైదాపురంలోని వైఎస్‌ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిలు ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా నాడు సైదాపురంలో 1000 కిలోమీటర్లకు విజయ సంకల్ప స్థూపం నిర్మించిన ప్రదేశంలో కార్యకర్తలతో కలిసి వారు ప్రత్యేక సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ దివంగత మహా నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలు ప్రారంభించిన పాదయాత్రలు చారిత్రాత్మకమైనవన్నారు. పాదయాత్ర స్ఫూర్తిగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తూ ప్రజా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి గుండెల్లో స్థానం పొందారన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులతో శాసన మండలి ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఘన విజయానికి ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి కృషి చేయాలని తెలిపారు. 7వ తేదీకి ఓటరు నమోదు ప్రక్రియ ముగియడంతో అధికారులు అర్హులైన ప్రతి పట్టభద్రుల ఓటు నమోదు చేసేలా ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పి.కృష్ణ, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, జెడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, మండల వైసిపి ఇన్‌చార్జ్ చెమిర్తి జనార్ధన్‌రాజు, ఎంఈవో దయాకర్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు దాసరిరాజు శంకర్‌రాజు, శ్రీనివాసులునాయుడు, యోగిరాజు, భాస్కర్‌రావు, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, సురేష్‌బాబు, కార్తీక్‌రాజు, వివేక్‌రెడ్డి, శేషయ్యనాయుడు, రాంగోపాల్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాతంగి కృష్ణను పరామర్శించిన నేతలు

**నెల్లూరురూరల్ నవంబర్ 6, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో వైసీపీ నేతల దాడికి గురై ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి.కృష్ణను ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ కార్పొరేషన్ మేయర్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డిలు బుజబుజనెల్లూరులోని మాతంగి.కృష్ణ నివాసంలో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాతంగి.కృష్ణను తన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మాతంగి.కృష్ణ కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి ఎల్లప్పుడూ టీడీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారితోపాటు జలదంకి.సుధాకర్, సాభిర్‌ఖాన్, సూరాబిత్తిన.రవీంద్ర, బాలకృష్ణచౌదరి, బాలసిద్ధయ్య తదితరులు ఉన్నారు.


వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు నగరంలో... అర్బన్, సంతపేట, దర్గామిట్ట, బారకాసు, సీతారామపురం, కొండాపురం, వరికుంటపాడు మండలాలకు విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031